విశాలాంధ్ర నంద్యాల

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 04, డిసెంబర్ 2022

ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ :రాష్ట్ర ప్రభుత్వం పేదలకు కేటాయించిన జగనన్న కాలనీని

సీపీఐ మండల సమితి బృందం,మండల కార్యదర్శి భార్గవ్‌ల ఆధ్వర్యంలో సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇల్లు కట్టిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి నేడు పేద ప్రజలకు ఇచ్చే ఇళ్లను పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో కేటాయించి,నిర్మాణానికి అణువు కానీ ప్రాంతంలో ఇవ్వడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే రూ. 1,80,000 ఏమాత్రం సరిపోవని,తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పేద లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి పట్టణ ప్రాంతాలలో ఐదు లక్షల రూపాయలు గ్రామీణ ప్రాంతాలలో మూడు లక్షల రూపాయలు ఇచ్చి ఇంటి నిర్మాణాలను పూర్తిచేసి మౌలిక వసతులను కల్పించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శులు తిరుమలేష్,దస్తగిరి,పట్టణ కార్యదర్శి నాగరాజు,భవన నిర్మాణ కార్మిక సంఘం,ఏఐటియుసి అనుబంధం జిల్లా కార్యదర్శి సురేంద్ర,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్,మండల నాయకులు ప్రదీప్,విజయ్,శరత్,తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ గర్జన కాదు ప్రజా మోసపూరిత గర్జన

విశాలాంధ్ర-బనగానపల్లె : ఐదో తేదీన వైసీపీ తలపెట్టిన రాయలసీమ గర్జన కాదు ప్రజా మోసపూరిత గర్జన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు .తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ రాష్ట్రంలో ఒకే రాజధాని అంటూ ముక్తకంఠంతో చెబుతున్నారని వైసిపి మాత్రం అధికారాన్ని అడ్డం పెట్టుకొని విద్యార్థులను,మహిళా సంఘాలను, ఉద్యోగులను,తదితరులను గర్జనకు రావాలని బెదిరిస్తున్నారని,వైసీపీ ప్రభుత్వంలో వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజలను భయందోళనకు గురి చేస్తున్నారని తెలిపారు.వైసిపి పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి ఈ గర్జన చేస్తున్నారని, ఆనాడు జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అమరావతి రాజధానిని చెప్పి ఇప్పుడు వికేంద్రీకరణ అనే పేరుతో ఇప్పుడు మాట తప్పుతున్నాడని,తెలుగుదేశం ప్రభుత్వంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకు పేర్లు మార్చి ఈరోజు ఆర్భాటంగా ప్రకటనల కోసం ప్రజల దనాన్ని దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి అత్తర్ జాహిద్ హుస్సేన్, కాత్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కాశిం బాబు, ఉప సర్పంచ్ బురానుద్దీన్, సలాం, అబ్దుల్ కలాం పాల్గొన్నారు.

టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేయాలి

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లా వ్యాప్తంగా టిడ్కో గృహాలను పూర్తి చేసి మౌలిక వసతులు కల్పించి టిడ్కో గృహ బాధితులకు అప్పగించాలని,జగనన్న కాలనీలో ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, పట్టణ రెవెన్యూ కార్యాలయాల ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో జరుగు ధర్నాలను జయప్రదం చేయాలని నంద్యాలలో టిడ్కో గృహ బాధితులందరూ ఈ నెల 5న మున్సిపల్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాలో పాల్గొనాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పిలుపునిచ్చారు.

పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్, పట్టణ సహాయ కార్యదర్శి జి సోమన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో నంద్యాల, డోన్, ఆళ్లగడ్డ ప్రాంతంలో దాదాపు 12 వేల టిడ్ కో గృహాలు 90% పనులు గత ప్రభుత్వం పూర్తి చేసిందని, కేవలం 10 శాతం పెండింగ్ పనులను వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయకుండా, పూర్తయిన గృహాలను లబ్ధిదారులకు ఇవ్వకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. కావున డిసెంబర్ 5న నంద్యాల జిల్లా తాసిల్దార్, మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టే ఆందోళనలో లబ్ధిదారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించకపోతే ఉద్యమిస్తాం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించకపోతే ఉద్యమిస్తామని కాంగ్రెస్ పార్టీ స్టేట్ మైనార్టీ నాయకులు శంసుల్ హక్ హెచ్చరించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా తగ్గిన మనదేశంలో మాత్రం ఆయిల్ ధరలు ఎందుకు తగ్గించడం లేదని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. అప్పుడు మోడీ నేను ప్రధానమంత్రి అయితే పెట్రోల్,డీజిల్ ధరలు భారీగా తగ్గిస్తారని చెప్పారని అధికారంలోకి వచ్చాక తగ్గించడం మాట ఏమో గాని పెంచుకుంటూ మాత్రం పోతున్నారని విమర్శించారు. ప్రస్తుత తరుణంలో డీజిల్ ,పెట్రోల్ ధరలను పది రూపాయలు నుంచి 15 రూపాయలు తగ్గించే అవకాశం ఉన్న మన రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలోని ఎంపీలు,ఎమ్మెల్యేలు పెట్రోల్ ,డీజిల్ ధరలను తగ్గించమని డిమాండ్ కూడా చేయడం లేదన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు అదుపులోకి రావాలంటే.. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే దేశం, రాష్ట్రలు అభివృద్ధి బాటలో పడుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

టిడ్కో గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణంలో నిర్మిస్తున్న టిడ్కో గృహాలు పూర్తి చేసి

బాధితులకు అందించాలని ఈ నెల 5న మున్సిపల్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాకు కదలి రావాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. వారు మాట్లాడుతూ వెంటనే టిడ్కో గృహాలు పూర్తిచేసి మౌలిక వసతులు కల్పించి డీడీలు కట్టిన వారికి అందించాలని ఈనెల 5వ మున్సిపల్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాలో టిడ్కో గృహ బాధితులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కారు బోల్తా - నలుగురికీ తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలం లోని నగళ్ళపాడు సమీపంలో 40వ జాతీయ రహదారిపై శనివారం అదుపు తప్పి కారు బోల్తా పడ్డ ఘటనలో తెలంగాణ రాష్ట్రం మహబూబ్‌నగర్‌కు చెందిన నల్గురు తీవ్రంగా గాయపడ్డారు.స్థానికులు తెలిపిన వివరాల మేరకు మహబూబ్‌నగర్‌కు చెందిన యువత టిఎస్ 06ఎఫ్ఈ 8649 నెంబర్ గల కారులో భావన,హారిక, మణికుమార్,సాయివర్ధన్‌లు తిరుమలకు దర్శనానికి వెళ్ళి తిరిగి వస్తుండగా నగళ్ళపాడు సమీపంలోకి చేరుకోగానే భవనాసి వంతెన వద్ద కారు వేగం అదుపు చేయలేక 100 అడుగుల మేర పల్టి కొట్టింది. గాయపడ్డ వారిని టోల్‌ప్లాజా అంబులెన్స్ లో ఆళ్ళగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఉత్తమ సేవా అవార్డులు అందుకున్న వైద్యులు

విశాలాంధ్ర - నంద్యాల : తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో

అంతర్జాతీయ వ్యర్థపదార్థాల అధ్యయన సంస్థ, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ , ఐపిఎల్ఎ సంస్థల ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న 12వ అంతర్జాతీయ వ్యర్థ పదార్థాల సుస్థిర నిర్వహణ సదస్సులో ఉత్తమ వైద్య సేవలందించిన ప్రతిష్టాత్మకమైన ఐకాన్ పురస్కారాలలో నంద్యాల కిడ్నీ సెంటర్ ద్వారా గత 12 సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ భార్గవర్ధనరెడ్డికి అత్యుత్తమ వైద్య సేవ పురస్కారం, ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, డాక్టర్ ఈశ్వరి నిర్వహిస్తున్న నయన నేత్ర, దంత ఆసుపత్రికి ఉత్తమ సేవలందించిన ఆసుపత్రిగా, అత్యున్నత వైద్య నైపుణ్య పురస్కారం ప్రముఖ రేడియాలజీ నిపుణులు డాక్టర్ పనిల్ కుమార్ కు తిరుపతి అంతర్జాతీయ సదస్సు ముగింపు ఉత్సవంలో అందజేశారు. అంతర్జాతీయ వైద్య సంఘం కోశాధికారి, మాజీ జాతీయ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రవివాన్ ఖేడ్ ఖర్, అంతర్జాతీయ సదస్సు నిర్వహణ చైర్మన్, కలకత్తా జాదవ్ పూర్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ సాదన్ కుమార్ ఘోష్, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ ఈ పురస్కారాలలో భాగంగా శాలువా, పురస్కార జ్ఞాపిక, ప్రశంసాపత్రం, బంగారు పతకం అందించి ఘనంగా సత్కరించారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: మండలంలోని సుద్దమల్ల, ఇంజేడు, ఆర్.జంబలదిన్నె, ఉయ్యాలవాడ గ్రామాల్లో వెలసిన లక్ష్మీనరసింహ కంబగిరి స్వామి, లక్ష్మీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వాములకు శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.ఉదయాన్నే భక్తులు ఆలయాలకు చేరుకొని అభిషే కాలు, ఆకుపూజ,కుంకుమార్చన,పూజలు చేశారు.అర్చకులు కమలేశ్ శర్మ,అనంతయ్య,భాస్కర్ శర్మ లక్ష్మణస్వాములు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

సోక్సోఫోన్ కళాకారులకు సన్మానం

విశాలాంధ్ర-మిడుతూరు : కడప జిల్లాలోని మండల కేంద్రమైన కలసపాడు గ్రామంలో లో జరిగిన పరిశుద్ధ పౌలు, పేతురు చర్చి వేడుకలలో నంద్యాల జిల్లాకు చెందిన సోక్సోఫోన్ కళాకారులు ప్రతిభ కనబరిచారు .శనివారం పౌలు, పేతురు 135 వ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా రాయలసీమలోని నాలుగు జిల్లాల నుండి క్రైస్తవులు ప్రతిష్ట మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని చింతల పల్లె ,పగిడ్యాల గ్రామాలకు చెందిన మేకల విజయ్ కుమార్,చింతలయ్య సోక్సోఫోన్ వాయిద్యంతో క్రైస్తవ భక్తి గీతాలను ఆలపించి భక్తులను ముగ్దులను చేశారు. అనంతరం మేకల విజయ్ కుమార్,చింతలయ్యలను చర్చి మహోత్సవ వేడుకలలో చర్చి నిర్వాహకులు పూలమాలవేసి దుశ్శాలువతో సన్మానించారు.

నమ్మి నష్టపోయాం

ఆత్మహత్యే శరణ్యం అంటున్న రైతులు
కాపు దశలో రాలుతున్న కాయలు

విశాలాంధ్ర-అవుకు : రైతులు ఆరుకాలం కష్టించి పండించిన పంట కాపు దశలో నేలరాలడంతో దిక్కుతోచని ఆ రైతులు మాకు ఆత్మహత్య మార్గమని అంటున్నారు. వివరాల్లోనికి వెళితే మండలంలోని ఉప్పలపాడు, మెట్టుపల్లి గ్రామాలలో సాగు చేసిన పత్తి పంట కాపుదశకు చేరుకున్నదని కాయలు రాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పలపాడు గ్రామానికి చెందిన రైతులు రహిమాన్ రసూల్ ఖాన్, రామకృష్ణుడు, చాకలి రాముడు, వర శేషన్న, బెస్త రాముడు, మెట్టుపల్లి గ్రామానికి చెందిన కృష్ణ అనే రైతులు పత్తి పంటను సాగు చేసి తీవ్రంగా నష్టపోయామని తెలిపారు. ఈ రైతులు బనగానపల్లె పట్టణంలోని పవన్ ఫర్టిలైజర్స్ దుకాణంలో గంగా కావేరి, అంకుర్ అనే రకం పత్తి విత్తనాలను కొనుగోలు చేసి సుమారుగా 11 ఎకరాలలో సాగు చేశామని తెలిపారు. అయితే పంట మాత్రం వేపుగా పెరిగిందని కాయలు మాత్రం రావడంలేదని అరకొరగా వచ్చిన కాయలు కూడా రాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని దుకాణ యజమానికి తెలుపగా వాతావరణ పరిస్థితులు కారణంగా పంట మీకు దక్కలేదని తెలివిగా సమాధానం చెప్పి దాటవేస్తున్నాడని పేర్కొన్నారు. అధికారులు మా యొక్క పొలాలలో సాగు చేసిన పత్తి పంటలను పరిశీలించి న్యాయం చేయాలని అభ్యర్థిస్తున్నారు. పత్తి సాగులో కొందరు రైతులు కౌలుకు తీసుకొని సాగు చేశామని భూ యజమానులకు ముందుగానే కౌలు డబ్బులు చెల్లించామని తెలిపారు.

తీరా చూస్తే పంట ఏమాత్రం కూడా రాకపోవడంతో సుమారుగా ఎకరాకు 50 వేల రూపాయలు దాకా ఖర్చు చేశామని తెలిపారు. మరికొందరు బంగారు ఆభరణాలను బ్యాంకులో తనకా పెట్టి ఆ డబ్బులతో పత్తి పంట కోసం ఖర్చు చేశామని ప్రస్తుతం బ్యాంకు అధికారులు డబ్బులు చెల్లించాలని నోటీసులు పంపారని రైతులు తెలిపారు. ఒకవైపు పంట రాకపోవడం మరోవైపు బ్యాంకు అధికారుల నోటీసులతో మా బతుకులు అయోమయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము ఆదుకోకపోతే ఆత్మహత్య మార్గమని రైతులు పేర్కొంటున్నారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలను ఖర్చు చేసి రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు కల్తీ లేని విత్తనాలను,రసాయన ఎరువులను అందిస్తున్నామని ప్రకటనలు చేస్తున్నప్పటికీ ఇలాంటి సంఘటనలు జరగటం సూచనీయమని రైతులు విమర్శిస్తున్నారు.

వ్యవసాయ అధికారి ప్రసాదరావు వివరణ....

ఈ విషయంపై అవుకు మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు ను వివరణ కోరగా ఉప్పలపాడు గ్రామంలో పత్తి పంట సాగుచేసిన మాట వాస్తవమేనేని పంటలో ఏపుగా పెరిగింది తప్ప కాయలు తక్కువగా ఉన్నాయని రైతులు తమను సంప్రదిస్తే శాస్త్రవేత్తలను పిలిపించి మరోసారి పంటను పరిశీలించి విత్తనాలను ల్యాబ్ కు పరీక్షల నిమిత్తం పంపిస్తామని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికార దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

ఏఐటీయూసీ 42 వ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : కేరళ రాష్ట్రంలోని అల్లపూజలో డిసెంబర్ 16 నుండి 20 వ తేదీ వరకు కూడా ఏఐటీయూసీ 42వ జాతీయ మహాసభలు జరుగుచున్నాయని కార్మిక వర్గం మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్ బాబు పిలుపునిచ్చారు. శనివారం పారమంచాల గ్రామంలో కార్మికులతో కలసి మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ దేశంలో అగ్రగామి కార్మిక సంఘం స్వతంత్రం కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించి, కార్మికులకై రక్తం చిందించి అనేక కార్మిక చట్టాలను సాధించిన ఘనమైన ఏఐటియుసి జాతీయ 42 వ మహాసభలు కేరళలోని అల్లపూజలో జరుగుతున్నాయని వారు తెలిపారు. ఈ మహాసభల విజయవంతనికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహానంది, దినేష్, ఏఐటీయూసీ నాయకులు మహబూబ్, మౌలాలి, శేఖర్, లాలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటుకరణ పాల్పడుతున్నదని దీనికి వ్యతిరేకంగా కార్మికులందరూ పోరాటానికి సిద్ధం కావాలని ఏఐటియుసి నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి శివ బాలకృష్ణ పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రంలోని ఏఐటీయుసీ కార్యాలయం నందు ఏఐటియుసి మండల కార్యదర్శి రామకృష్ణతో కలిసి ఆయన ఏఐటియుసి జాతీయ మహాసభల కరపత్రలను విడుదల చేశారు.ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం అనేక దశాబ్దాల పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలనుబిజెపి ప్రభుత్వం రద్దు చేసిందని,నాలుగు కార్మిక కోడ్స్ అమలు చేసేందుకు సిద్ధమవుతున్నదని తెలిపారు. మహాసభలు జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కొలింగుల సిపిఐ నాయకులు సూర్యనారాయణ ఏఐటియుసి నాయకులు మహేష్,విజయచంద్ర, విజయ్ పాల్గొన్నారు.

రాష్ట్రానికి సైకో పాలన వద్దు

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్రంలో సైకో పాలన వద్దని సైకిల్ పాలనే ముద్దని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణం 2వ వార్డులో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి, భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఫరూఖ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా టిడిపి నేతలకు వార్డు ప్రజలు, నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం టిడిపి నేతలు ఇంటింటికి వెళ్లి గత మూడున్నర ఏళ్లుగా జగన్ రెడ్డి హయాంలో తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కరపత్రం ద్వారా ప్రజల నుండి లిఖిత పూర్వకముగా తీసుకున్న తర్వాత వారి మొబైల్ నెంబర్ నుండి కలిసి పోరాడేందుకు "9261292612" నెంబర్ కి మిస్డ్ కాల్ తీసుకున్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-వెలుగోడు : వెలుగోడు పట్టణంలో ని 2,3,4,5, సచివాలయాలను ఐ. టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి రవీంద్రా రెడ్డి శనివారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది చాలామంది గై ర్హాజర్ కావడంపై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. స్పందన రిజిస్టర్ గురించి 4 సచివాలయంలో అడగగా, కనిపించ లేదని

డిజిటల్ అసిస్టెంట్ చెప్పారు. కొందరు సిబ్బంది హాజరు పట్టికలో సంతకాలు చేయలేదు. 3 సచివాలయం లో కేవలం ఇద్దరే ఉన్నారు.ఒకరు ఏ.ఎన్. ఎం., ఇంజనీర్ అసిస్టెంట్ మాత్రమే ఉన్నారు. ఏ సచివాలయంలో కూడా స్పందన కార్యక్రమం నిర్వహించ లేదు.ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 5 వరకు స్పందన నిర్వహించాలని ఉత్తర్వులు ఉన్నా, ఏ సచివాలయంలో స్పందన నిర్వహించడం లేదు.దానికి సంబంధించిన రిజిస్టర్లు కూడా లేవంటే వారు ఏ విదంగా విధులు నిర్వహిస్తున్నారో అర్థం అవుతుంది.సచివాలయాలలో శుభ్రత లేక కాగితాలు, టి గ్లాసులు ఎక్కడ అంటే అక్కడ పడి ఉండి అపరిశుభ్రంగా ఉండటంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ సిబ్బంది తో శుభ్రం చేయించుకోవాలని, ఈ మేరకు ఎంపిడిఓ కు సిబ్బంది ని ఏర్పాటు చేయమని ఆదేశించారు. పట్టణంలో ని స్పెషల్ స్కూల్, ఇందిరానగర్ లోని పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ శ్రీనివాసులు తో కలసి ప్రాజెక్టు అధికారి సందర్శించారు. ఓటర్ నమోదు గురించి అడిగి, 18 సంవత్సరాలు నిండిన వారి ఓటు నమోదు లో వలింటీర్ల ను ఉపయోగించుకోవాలని బి.ఎల్.ఓ లకు సూచించారు.జంబులయ్య అనే సిబ్బంది లేదని మెమో ఇవ్వాలని తెలిపారు.

జాతీయ స్థాయి సెపక్ తక్ర కి ఎంపిక

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : బీహార్ రాష్ట్రం పాట్నా లోని పాటలిపుత్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఈ నెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరగనున్న 26వ జాతీయ స్థాయి జూనియర్ బాల బాలికల ఛాంపియన్ షిప్ సెపక్ తక్ర పోటీలకు నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం నుంచి ఇద్దరు క్రీడాకారులు ఎంపిక అయ్యారని నంద్యాల

జిల్లా సెపక్ తక్ర అసోసియేషన్ చైర్మన్ ప్రజ్ఞ నరసింహారెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా లోని ఆళ్లగడ్డ లో నవంబర్ 12,13 వ తేదీ న జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో నంద్యాల జిల్లా తరుపున పాల్గొని ప్రతిభ కనబరిచిన జయసింహా, శ్రీనివాసులు జాతీయ స్థాయి కి ఎంపిక అయ్యారు. క్రీడాకారులను స్థానిక పీడీ లు నరసింహ,నాగేంద్ర, దేవేంద్ర, శ్రీనివాసరెడ్డి,బాబు, ప్రతాప్ అభినందించారు.

ఈ చలానాలు రద్దు చేయాలి

విశాలాంధ్ర-నందికొట్కూరు : ఆటో మోటార్ వాహనాలకు సెల్ ఫోన్ తో ఫోటోలు తీయడాన్ని నిషేధించాలని పెండింగ్ ఈ చలానాలు రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రఘురాం మూర్తి, కార్యదర్శి రమేష్ బాబు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఆటో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీనివాసులు, మహానంది,దినేష్,ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు మహబూబ్,మౌలాలి,శేఖర్,బాబు పాల్గొన్నారు.

జోనల్ స్థాయి పోటీలకు విద్యార్థులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : జగనన్న క్రీడా సంబరాలను పురస్కరించుకొని నంద్యాల జిల్లాలో గత నెల 29,30 వ తేదీలలో జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో ఆళ్లగడ్డ నియోజకవర్గం క్రికెట్ జట్టు ప్రథమ బహుమతి సాధించింది.ఈ సందర్భంగా గెలిచిన జట్టును శాసన మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రారెడ్డి లు అభినందించారు. ఈ జట్టుకు రాయలసీమ జోనల్ లో పాల్గొనేందుకు అవసరమైన రవాణా ఖర్చులను సమకూరుస్తామని వారు హామీ ఇచ్చారు. ఇందుకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నియోజకవర్గ వాలీబాల్ జట్టు కూడా జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు.మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఆళ్లగడ్డ జోన్ వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, దాదా పీర్, నరసింహులు,బాబు, ప్రతాప్, దేవేంద్ర పాల్గొన్నారు.

స్థలం అర్జీని తిరస్కరించాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: ప్రభుత్వ ఖాళీ స్థలంకు పన్నుకు పెట్టుకున్న

అర్జీని తిరస్కరించాలని మోమిన్ ఇస్మాయిల్ జబివుల్లా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాసరావుకు,చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, కో ఆప్షన్ సభ్యులు రషీద్ లకు వినతిపత్రం అందజేశారు. ఇస్మాయిల్ జబివుల్లా మాట్లాడుతూ గతంలో ఈ స్థలమును చిన్న అహ్మద్ అతని కుమారులు ఆక్రమించుకోవడానికి సిమెంటు దిమ్మలు వేయడంతో అప్పటి తహసిల్దార్ అంజనాదేవి పోలీసుల సహాయంతో ప్రభుత్వ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ స్థలం పై పెట్టుకున్న అర్జీలను కమిషనర్ చైర్మన్ తిరస్కరించాలని ఆయన కోరారు.

వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బనగానపల్లి : నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలోని మిట్టపల్లి గ్రామం వద్ద దాక్టర్కు క్రిమిసంహారక మందులు పిచికారి చేయడానికి ట్రాక్టర్ కు మరమ్మత్తులు చేపట్టే సమయంలో ట్రాక్టర్ నుండి రాడ్డు ఎగిరి వచ్చి తలకు తగలంతో బనగానపల్లె పట్టణానికి చెందిన అభి రసూల్ (భాష) అనే వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందడం జరిగింది. పోలీసులు విచారణ చేపట్టడం జరిగింది.

ఆలయ నిర్మానానికి భూమి పూజ

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : శంకరాపురం గ్రామంలో శనివారం శ్రీరామ మందిర నిర్మాణానికి గ్రామ ప్రజల సహకారంతో ఆ గ్రామ సేవాసమితి కృషితో నిర్మించడానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.దశాబ్దాల కాలంగా శ్రీ రామ మందిరం నిర్మించాలన్న గ్రామ ప్రజల కల సాకారం కానుంది.ఈ బృహత్తర కార్యక్రమానికి గ్రామ ప్రజలు,ఉద్యోగులు,స్వచ్ఛంద ఉద్యోగుల సామూహిక సహకారంతో వచ్చే ఏడాదికి శ్రీ రామ మందిర నిర్మాణం పూర్తి కావాలన్న సంకల్పంతో ఏకాదశి ఉపవాస దీక్షతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అందరి సహకారం,ప్రక్క గ్రామాల ఆదరాభిమాలతో ముందుకు పోతున్నారు.శ్రీరామచంద్రుని ఆశీర్వాదంతో అచిరకాలంలోనే మందిర నిర్మాణం పూర్తవ్వాలని,స్వామి కృపా కటాక్ష వీక్షణాలు వర్షిస్తాయని ప్రార్థిస్తూ,శ్రీ వెంకటేశ్వర భజన మండలి గ్రామ పెద్దల సహకారం,శంకరాపురం సేవాసమితి కృషితో నిర్మాణానికి ముందుకు సాగాలని నిశ్చయించుకొన్నారు.

6న కాశిరెడ్డి నాయన ఆరాధన

విశాలాంధ్ర-అవుకు : మంగంపేట గ్రామ సమీపంలోని సీతారామపురం లో వెలసిన కాశిరెడ్డి నాయన ఆరాధన ఈనెల ఆరవ తేదీన నిర్వహించనున్నట్లు కాశిరెడ్డి నాయన భక్త బృందం సభ్యులు తెలిపారు. వారు మాట్లాడుతూ కాశిరెడ్డి నాయన ముఖ్య శిష్యుడు గణపతి స్వామి వారి ఆధ్వర్యంలో కాశిరెడ్డి నాయన 27వ ఆరాధన ఉత్సవాలను ఈనెల ఆరవ తేదీన మంగళవారం నిర్వహించినట్లు తెలిపారు.ఉదయము 5 గంటల నుండి స్వామివారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాశిరెడ్డి నాయన భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారు కావున బనగానపల్లి, డోంట్ డిపో ల నుండి ఆర్టీసీ బస్సులను సీతారామపురానికి నడిపినట్లు తెలిపారు.

వివాహ వేడుకల్లో బిసి దంపతులు

విశాలాంధ్ర-బనగానపల్లి : పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు బనగానపల్లె మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన రామసుబ్బారెడ్డి కుమారుడు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి, మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

పట్టణంలో వివాహ వేడుకల్లో భువనేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: పట్టణంలోని చౌడేశ్వరి దేవి కళ్యాణమండపం నందు ఆంధ్రజ్యోతి విలేఖరి కృష్ణ వివాహ కార్యక్రమం లో వైసీపీ శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మాజీ సింగల్ విండో చైర్మన్ జడ్డు శ్రీనివాసరెడ్డి కుమారుడి వివాహ ముహూర్త కార్యక్రమం లో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, జడ్పీటిసి శంకర్ రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రషీద్, కౌన్సిలర్ సుల్తాన్, వైసిపి నాయకులు పువ్వాడి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో కీలక పాత్ర పోషించేది జర్నలిస్ట్‌లే

విశాలాంధ్ర - నంద్యాల : ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తున్నాయని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం,ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో పత్రికలు విశేష పాత్ర పోషిస్తున్నాయని మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల మినీ కాన్ఫరెన్స్ హాలులో భారత ప్రభుత్వం, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, కేంద్ర క్షేత్ర ప్రచార విభాగ అసిస్టెంట్ డైరెక్టర్ శివహరి నాయక్ ఆధ్వర్యంలో వార్తా లాప్ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు డిఆర్ఓ పుల్లయ్య, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ డైరెక్టర్ హెలికెరీ, డిఐపిఆర్ఓ జయరావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ

పిడి లీలావతి, రామకృష్ణ విద్యా సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అవగాహన కల్పించడంతో పాటు పథక ప్రయోజన లబ్ధి పొందడానికి పత్రికలు దోహదం చేస్తాయన్నారు. డిఆర్ఓ పుల్లయ్య మాట్లాడు తూ పత్రికా రంగం లేనిదే సమాజం లేదని, సమాజంలోని ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో పత్రికలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 04, డిసెంబర్ 2022

విమర్శించే ముందు చరిత్ర మర్చిపోకూడదు

విశాలాంధ్ర - కౌతాళం రూరల్ : నాయకులను విమర్శించే ముందు చరిత్రను మర్చి పోకూడదని మంత్రాలయం నియోజకవర్గం సీనియర్ నాయకులు గోతులదొడ్డి ఉల్లిగయ్య అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా వైసీపీ అధ్యక్షుడు రామయ్య మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డిని విమర్శించడం తగదన్నారు. కేంద్ర, రాష్ట్ర పదవులను అధిష్టించి మచ్చలేని నాయకుడిగా పేరొందిన నాయకులపై విమర్శించడం చాలా విచారకరం అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని భూ కబ్జాలు, అక్రమ ఇసుక రవాణ, అక్రమ మద్యం వ్యాపారం అక్రమ సంపాదనే ధ్యేయంగా పాలన చేస్తున్న మీరు విమర్శించే అర్హత లేదన్నారు. రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్కే గోవిందు, కురువ వీరేష్, మహాన్తేష్, వెంకన్న, దుర్గయ్య, సిద్దేశ్, మనీ పాల్గొన్నారు.

రైతు రక్షణ పాదయాత్రను జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కర్నూలు జిల్లా సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు రక్షణ పాదయాత్రను జిల్లా వ్యాప్తంగా నాలుగు బృందాలుగా ఏర్పడి,డిసెంబర్ 16 నుంచి 20 తేదీ వరకు చేపట్టబోయే పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య తెలిపారు. అనంతరం ఎమ్మిగనూరు నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశాన్ని మెడికల్ స్టోర్స్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ మండల కార్యదర్శి బి చిన్నన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునేప్ప పాల్గొని మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపే నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తామని నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చే అధికారంలోకి వచ్చిన ఎనిమిదేళ్ల కాలం కావస్తున్న ఒక హామీలు కూడా నెరవేర్చలేక పోయాడని, సామాన్య మానవుల ఏమీ కొనలేని విధంగా నిత్యవసర ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెంచేశారని ఈ సందర్భంగా వారు తెలిపారు. డిసెంబర్ 16 నుంచి 20 తేది వరకు ఆధ్వర్యంలో నాలుగు బృందాలుగా ఏర్పడి రైతు రక్షణ పాదయాత్ర చేపట్టడం జరుగుతుందని, 20 తేదీన కర్నూల్ లో భారీ ధర్నా నిర్వహించడం జరుగుతుందని, కాబట్టి ఈ పాదయాత్రలో రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, భాస్కర్ యాదవ్, సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, గోనెగండ్ల నందవరం మండల కార్యదర్శి నాగప్ప, గిడ్డయ్య, రైతు సంఘం నాయకులు సత్తెన్న, పార్టీ ప్రజా సంఘాల నాయకులు బాలరాజు,సమీవుల్లా, బజారి, వీరేష్, మల్కన గౌడ్, రాజీవ్, విజయేంద్ర, రంగస్వామి,సుంకన్న, లక్ష్మీ,ఈశ్వరమ్మ, రంగమ్మ, లలితమ్మ,నాగమ్మ,మునెమ్మ, సుగుణమ్మ,లక్ష్మి జయరాం,మరియు గోనెగండ్ల నందవరం ఎమ్మిగనూరు మండలం పట్టణానికి సంబంధించిన 150 పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-పత్తికొండ: సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి చేతుల మీదుగా శనివారం పత్తికొండ లోని ఎమ్మెల్యే స్వగృహంలో బాధితులకు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కింద అమలు కానీ జబ్బులకు సీఎం సహాయనిధి తోడ్పాటు అందిస్తుందని, దరఖాస్తు చేసుకున్న బాధితులకు త్వరితగతిన సహాయం అందిస్తామని తెలిపారు. వివిధ రకాల అనారోగ్యాలకు గురైన బాధితులకు మొత్తం 7 లక్షల 4 వేల రూపాయల చెక్కులను బాధితులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాధితులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే శ్రీదేవికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర-వెల్దుర్తి : పట్టణంలోని రేణుక ఎల్లమ్మ తట్టుకునే రంగ భరత్ ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణాలను లోని రిజిస్టర్లను స్టాక్ బోర్డులను లైసెన్సులను అనుమతి పత్రాలను గోడౌన్లలో ఉన్న ఎరువులను నిల్వను మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా తనిఖీని చేపట్టారు. అనంతరం ఎరువుల డీలర్లు స్టాక్ రిజి స్టర్లు బిల్ బుక్స్ స్టాక్ బోర్డు ను రోజువారిగా తప్పనిసరిగా నమోదు చేస్తూ అనుమతి ఉన్న ఎరువులను మాత్రమే అవ్వాలని డీలర్లకు తెలియజేశారు.

పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కోసిగి : గ్రామంలో లో ఉన్న మౌంట్ కార్మెల్ హై స్కూల్ యాజమాన్యం విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తుందన్నారని పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యలయంలో ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ వీరేంద్ర కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్ మంత్రాలయం తాలుక అధ్యక్షుడు ఎస్.ఈరేష్, మండల కార్యదర్శి అంజి, సహాయ కార్యదర్శి వీరేష్ లు మాట్లాడుతూ మౌంట్ కార్మెల్ హై స్కూల్ యాజమాన్యం ఫీజుల పేరు చెప్పి విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేస్తూ అధిక ఫీజులను కట్టించుకుంటున్నారు. ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు మల్లికార్జున, స్వామి, లక్ష్మిరెడ్డి,యేసు, పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం పై అవగాహన

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామంలో ఏపీసీఎన్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల భూమి, మనుషుల ఆరోగ్యం, పర్యావరణానికి జరిగే మేలు గురించి రైతులకు వివరించారు. పీఎండీఎస్ బీజామృతము, ఘనజీవామృతం, ద్రవ బీజామృతము, కషాయాలు, పుల్లటి మజ్జిగ గురించి రైతులకు తెలియజేస్తూ డెమో ఇచ్చారు. (వార్డు సభ్యులు శివ, బొడ్డన్న, మహాదేవ, మేటి వీరేష్, గ్రామ వాలంటీర్ ఈరన్న, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వం

విశాలాంధ్ర - చిప్పగిరి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టి నాలుగేళ్లుగా రైతులను నట్టేట ముంచిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇదేమి ఖర్మ అని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. శుక్రవారం ఆలూరు నియోజకవర్గం లోని చిప్పగిరి మండల పరిధిలో దౌల్తాపురం, నంచర్ల, బెల్డోనా గ్రామాలలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనిపెట్టిన ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. చిప్పగిరి మాజీ జెడ్పిటిసి సభ్యులు ఏరూరూ మీనాక్షి నాయుడు, మండల టిడిపి కన్వీనర్ వలి, తెలుగు దేశం పార్టీ నాయకులు అర్థగిరి రఘురెడ్డి, మిరపకాయల చంద్ర, రామదుర్గం తిమ్మయ్య, నగర డో నా కిష్టప్ప, రామాంజనేయులు, హరిబాబు, చంద్ర పాల్గొన్నారు.



బిసి మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ: ఈనెల 7వ తేదీన విజయవాడలో తలపెట్టిన జయహో బీసీ మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్యే స్వగృహంలో బీసీ మహాసభ వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీలకు వెన్నెముక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని, బీసీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేయడం జరిగిందని, నామినేటెడ్ పోస్టులు, మంత్రివర్గం, స్థానిక సంస్థల పదవులు కేటాయించడంలో తమ ప్రభుత్వం పారదర్శకతను పాటించిందన్నారు. ఎంపీపీ నారాయణదాసు, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, మాజీ సర్పంచ్ సోమశేఖర్, వైసీపీ జిల్లా కార్యదర్శి కారం నాగరాజు, కోతి రాళ్ల, దూదేకొండ, పెద్దహుల్తి, చక్రాల సర్పంచులు ఆంజనేయ, రెహమాన్, విజయలక్ష్మి, శ్రీరాములు పాల్గొన్నారు.

19లోగా ఇంటర్ ఫీజులు చెల్లించండి

విశాలాంధ్ర-మద్దికెర: ఈనెల 19 లోగా ఇంటర్మీడియట్ 2022-2023 వార్షిక విద్యా సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఫీజులు చెల్లించుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సవిత తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సెక్రటరీ ఆదేశాల మేరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం అన్ని గ్రూపుల విద్యార్థులు రూ.510, ప్రాక్టికల్స్ కు రూ.210 ఫీజులు చెల్లించాలన్నారు. అలాగే మొదటి రెండవ సంవత్సరం ఫెయిల్ అయిన విద్యార్థులు రూ.1230 చెల్లించాలన్నారు.

ధ్యానం సర్వరోగ నివారిణి

విశాలాంధ్ర-కోడుమూరు : ధ్యానం సర్వరోగ నివారిణి అని, ఇంతటి ప్రశాంత వాతావరణంలో ధ్యాన మందిరం ఏర్పాటు చేయడం ఈ ప్రాంతవాసులు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నానని మండల తహసిల్దార్ శేషఫణి అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక వెంకటేశ్వర నగర్ లో ఉన్న ధ్యాన మందిరంలో 10వ వార్షికోత్సవ వేడుకలు కే పరిమళారెడ్డి,కే హేమాద్రిరెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ శేషఫణి, ఎమ్మిగనూరు ఎమ్మిగనూరు సీనియర్ పిరమిడ్ మాస్టర్ వీరన్న శెట్టి,డిప్యూటీ తాసిల్దార్ రామాంజనేయులు,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి,డోన్ యూనివర్సల్ సింగర్స్ పద్మావతి, రామాంజనేయులు హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ స్థిర సుఖాసనంలో ప్రశాంతంగా కూర్చుని రెండు చేతుల వేళ్ళు కలిపి పట్టుకుని,రెండు కళ్ళు మూసుకుని ప్రకృతి సహజంగా మానవ శరీరంలో జరిగే ఉచ్ఛ్వాస-నిశ్వాసాలను ఏకధారంగా గమనిస్తూ చేసే ధ్యానం అనేది అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతూ ఆయుష్షు పెంచుతుందని తెలిపారు. ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని ఆరోగ్యంగా ఉండాలంటే ఆనందంగా ఉండాలని,ఆనందంగా ఉండాలంటే ఆత్మజ్ఞానము పొంది ఆధ్యాత్మిక విద్యను అభ్యసించాలని సూచించారు.ధ్యానం వల్ల కలిగే ఉపయోగాలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా ధ్యాన మందిరం సభ్యులు పరిమళారెడ్డి, హేమాద్రిరెడ్డిలను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. అంతకుముం032,033దు ధ్యాన మందిరం సభ్యులు పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామ్మోహన్, సుబ్రహ్మణ్యం,పెద్దయ్య కులాయప్ప, రామచంద్రారెడ్డి,వీరన్న,విజయభాను పాల్గొన్నారు.

బి.వై.రామయ్య నోరు అదుపులో పెట్టుకో..!

విశాలాంధ్ర-గోనెగండ్ల : వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు, కర్నూలు నగర మేయర్ బి.వై.రామయ్య నోరు అదుపులో పెట్టుకోవాలని తెలుగుదేశం పార్టీ బి.సి.వాల్మీకి మండల నాయకులు, తెలుగు దేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.ప్రభాకర్ నాయుడు ,మాజీ సర్పంచ్ రంగముని,గంజిహళ్లి పెద్ద లక్ష్మనా ఎన్ వి బాబు నాయుడు,చెన్నెల రాయుడు, టిడిపి జిల్లా విభాగ సంస్కృతి కళాకారుల ప్రధాన కార్యదర్శి కౌలుట్లయ్య నాయుడు లు, హెచ్చరించారు. శనివారం వారు పాత్రికేయుతో మాట్లాడుతూ తనకు రాజకీయ బిక్ష పెట్టిన మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిపై విమర్శలు గుప్పిస్తే భవిష్యత్తులో బి.వై. రామయ్య కు పుట్టగతులు ఉండవన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మెప్పు పొందేందుకే.. కోట్ల కుటుంబం పై అర్ధరహిత ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. కోట్ల కుటుంబం జిల్లాకు ఏమి చేసిందని ఆరోపించిన రామయ్య... జాతీయస్థాయిలో కర్నూలు ఖ్యాతిని నిలబెట్టింది కోట్ల కుటుంబం కాదా అని ప్రశ్నించారు. పల్లె పల్లెకు త్రాగునీరు, సాగునీరు అందించిన ఘనత కోట్ల దేనన్నారు. నీ వెంట పదిమంది కూడా లేకపోయినా విద్యావంతుడని, బీసీ బోయ కులమునకు చెందినవాడని కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి నిన్ను రాజకీయంగా ప్రోత్సహించడం వల్లే నేడు నీవు ఈ స్థాయిలో ఉన్నావని దీనిని మరిచిపోయి,మతిభ్రమించి మాట్లాడడం సరికాదన్నారు. కోట్ల కుటుంబంతో నీవు పెట్టుకుంటే జిల్లాలో ఎక్కడ తిరగలేవని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కడపల చిన్న వెంకటేష్,గువ్వల దొడ్డి కృష్ణ,గంజిహళ్లి వెంకటేష్,కల్లపారి రంగముని,బ్రతకన్న,మునెప్ప,పుగ్యాల రంగముని పాల్గొన్నారు.

వాలంటీర్లకు ఉన్న విలువ ప్రజా ప్రతినిధులకు లేదు

విశాలాంధ్ర - హొళగుంద: మండలంలో వాలంటీర్లకు ఉన్న విలువ ప్రజాప్రతినిధులకు లేదంటూ సర్పంచులు ఎంపీటీసీలు ఆరోపించారు .మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ నూర్జహాన్ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఎం డి ఓ దాసా నాయక్ మండల అభివృద్ధి వివరాలు సమావేశంలో వివరించారు .మండలాభివృద్ధి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు ,ఆయా శాకాలవారీగా అధికారులు మాట్లాడారు సమావేశంలో గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు మండల కో ఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో ప్రజా ప్రతినిధులకు కనీస గౌరవం వాలంటీర్లు ఇవ్వడం లేదని అంతా తామై పనిచేస్తున్నప్పుడు ఇంకా తమకు పదవులు ఎందుకని అధికారులను ప్రశ్నించారు .మండలంలో ఏ ఒక్క పని కావాలన్నా వాలంటరీ చేస్తున్నప్పుడు ఇక తమకు ఎందుకు ప్రజలు ఎన్నుకున్నారని వాపోయారు .చెత్త ఊడ్చేవాడి కన్నా హీనంగా ప్రజా ప్రతినిధులు ఉన్నారని కేవలం ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయామని వాపోయారు .అధిక వర్షం వల్ల వరి పత్తి మిరప తదితర పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని వెంటనే అధికారులు ఆదుకోవాలని ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేశారు .లింగంపల్లి ఎండిహళ్లి ఆర్ వి కె కేంద్రంలో సచివాలయం సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తమకు ఇష్టం వచ్చినట్లు కార్యాలయానికి వచ్చి వెళుతున్నారని దీనివల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని సర్పంచులు ఎంపీటీసీలు ఆరోపించారు. మండలంలో ఉపాధి దొరకక ప్రజలు పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లి పోతున్నారని ఊరికి ఊరే కాలవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం సిగ్గుచేటని సర్పంచులు వాపోయారు. సకాలంలో ఉపాధి పనులు ప్రారంభం కాక తక్కువ వేతనాలు మంజూరు కావడం పనికి తగ్గట్టుగా కూలి లభించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు .సంబంధిత అధికారులనిర్లక్ష్యం వల్ల మండలంలో అధికంగా ప్రజలు వలస వెళ్లారని ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పేర్కొన్నారు . మండల సమావేశంలో మండల ఉపాధ్యక్షురాలు గాదెమ్మ ,జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు కురువ బుజ్జమ్మ ,ఆయా శాఖ అధికారులు సర్పంచులు ,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

చెత్త తోపుడుబండ్లను ప్రారంభించిన పాణ్యం శాసనసభ్యులు కాటసాని

విశాలాంధ్ర-కర్నూల్ లీగల్ : కల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట చెత్త తోపుడుబండ్లను శనివారం పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి తోపుడుబండ్లను పంపిణీ చేస్తుందన్నారు. చెత్త బండ్లలో వేసుకొని ఒకచోట తరలించే ప్రయత్నం గా ఉంటుందన్నారు గ్రామాలలో చెత్త ఇంటింటికి తోపుడు బండ్ల ద్వారా తీసుకెళ్లి ఒకచోట దంపు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ బాబు ఎంపీడీవో రమణమూర్తి జడ్పిటిసి ప్రభాకర్ ఎంపిపి శారద మండల అధికారులు పాల్గొన్నారు.

వికేంద్రీకరణతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర కర్నూలు హాస్పెటల్ : వికేంద్రీకరణతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాద్‌రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని ప్రభుత్వ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, హాఫీజ్‌ఖాన్, మాజీ ఎంపీ బుట్టారేణుకతో కలసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాని ఎంతో ముందుకు తీసుకుపోవాలని ప్రయత్నిస్తుంటే ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు మాత్రం రాష్ట్రాని అదోగతి పాలుచేయాలని కంకనం కట్టుకున్నారన్నారు.బాబు పాలనలో అభివృద్ధికి చేసిన ఖర్చు ముఖ్యమంత్రి జగన్‌పాలనలో చేసిన ఖర్చు అంచనా వేసుకుంటే అభివృద్ధి ఏమిటో తెలుస్తుందన్నారు. రాష్ట్రాంలో ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందాలన్నదే జగన్ ధ్యేయమన్నారు. హైకోర్టు సాధించుకోలేకపోతే రాయలసీమ మరో 100 సంవత్సరాలు అభి వృద్ధిలో వెనుకపడతామన్నారు. సోమవారం జరిగే గర్జనలో రాయలసీమ అభివృద్ధి కోరే ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. రాజకీయాలకు అతీతంగా పార్టీలతో సంబంధం లేకుండా సభకు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

గ్రామాల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతాం

విశాలాంధ్ర-కృష్ణగిరి : గ్రామాల అభివృద్ధి మా ధ్యేయం ఏవైనా సమస్యలుంటే ప్రత్యేక దృష్టి పెడతామని మండల అధ్యక్షులు వెంకటరామరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మోహన్ కుమార్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అధికారులు, సర్పంచులు ,ఎంపీటీసీలు హాజరై వివిధ శాఖల అధికారులు వారి అభివృద్ధి నివేదికలను చదివి వినిపించారు. ఎరుకలచెరువు ఎస్సి హాస్టల్ లో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని సాంఘిక సంక్షేమ అధికారి నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. అదే గ్రామంలో అంగన్వాడి నూతన బిల్డింగ్ నిర్మించాలని సర్పంచ్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. చిట్యాల గ్రామంలో ఉపాధి పనులు సక్రమంగా జరగాలని అలాగే పండ్ల మొక్కలను అర్హత కలిగిన ప్రతి రైతుకు అందించాలని104 ద్వారా ప్రతి గ్రామంలో వైద్య సేవలు మెరుగుపరచాలని సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్ కోరారు. అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ త్రాగునీటి సమస్య ఉన్న గ్రామాల్లో నీటి ఎద్దడిని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఉపాధి హామీ పథకం పనులు వేగవంతం చేయాలని ఆ శాఖ అధికారులకు ఆయన సూచించారు. విద్య, వైద్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అధికారులకు తెలిపారు. పారిశుద్ధ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించే విధంగా పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా తీసుకోవాలన్నారు. జగనన్న ఇల్లు నిర్మాణాలు పనులు వేగవంతంగా జరగాలని హౌసింగ్ ఏఈకి ఆదేశించారు. గ్రామాల అభివృద్ధి భాగంలో మండల అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఆయన తెలిపారు. జగనన్న గోరుముద్ద పథకాన్ని సక్రమంగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్సీ సుబ్రహ్మణ్యం, సిడిపిఓ శంషాద్ బేగం, వైస్ ఎంపీపీ 1 బోయ సుశీల, వైస్ ఎంపీపీ 2 కత్తి రాజేష్, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఏఈ అబ్దుల్ వహీద్, ఎంఈఓ విజయభాస్కర్, ఏపీవో సుకూర్ ఏపీఎం దాసన్న వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్లను నిర్మించుకోవాలి

విశాలాంధ్ర - హొళగుంద : జగనన్న కాలనీలో ఉన్న ఇండ్లను లబ్ధిదారులు వెంటనే నిర్మించుకోవాలని ఎంపీపీ నూర్జహ తనయుడు ఈసా, వైకాపా మండల కన్వీనర్ షఫీలా ,వ్యవసాయ అడ్వైజర్ కమిటీ నెంబర్ కుమార్ స్వామి ,ఎండిఓ దాసానాయక్ విజ్ఞప్తి చేశారు. జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇండ్లను శనివారం పరిశీలించారు. నూర్ జాన్ తనయుడు ఈసా మాట్లాడుతూ జగనన్న ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పించిందని ప్రజలు ముందుకు వచ్చి ఇండ్లను నిర్మించుకోవాలని కోరారు .కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వర్మ ,వర్క్ ఇన్స్పెక్టర్ గంగమ్మ ,వైకాపా నాయకులు గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి ధర్నా హత్య

విశాలాంధ్ర కర్నూల్ క్రైం నగరంలో దారుణ హత్య జరిగింది. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి సుబ్రహ్మణ్యం నగరంలోని మాధవ నగర్ లో హత్యకు గురయ్యాడు. అయితే హత్యకు గల కారణాలు ఇంకా తెలియ రాలేదని పోలీసులు తెలిపారు.నగరంలోని మాధవినగర్‌లో నివాసం ఉంటున్న సుబ్రహ్మణ్యం (84) సంవత్సరాలు సుబ్రహ్మణ్య శర్మ తన మనవడు కోడలు తో కలిసి నివసిస్తున్నారు కోడలు ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుండగా మనవడు ఓ గుడిలో పూజారిగా ఉన్నాడు ఉదయం కోడలు పాఠశాలకు వెళ్లాక సుబ్రహ్మణ్యం హత్యకు గురైనట్లు పోలీసులు భావిస్తున్నారు. మనవడు దీపక్ ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నమని హత్య గల కారణాలు తెలుస్తుందని సిఐ తాబ్రిజ్ తెలిపారు.

విద్యాశాఖ అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-వెల్దుర్తి : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షురాలు బొమ్మన సరళ రెడ్డి వైయస్సార్ పి మండల కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్ రెడ్డి జడ్పిటిసి సభ్యుడు సుంకన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మండల విద్యాధికారిపై జడ్పిటిసి సుంకన్న వైస్ ఎంపీపీ చెరుకులపాడు రాజేశ్వరిలు అధికారి నిలదీశారు మండలంలో విద్యార్థులు ఎలా ఉన్నారు మధ్యాహ్న భోజనం ఎలా సాగుతుందని మీరు తనిఖీలు చేయరా వెల్దుర్తి జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో విద్యార్థులు గొడవలు పెట్టుకుని తల్లిదండ్రులకు చెడ్డపేరు చేస్తున్నారని అక్కడున్న ప్రధానోపాధ్యాయుడు గానీ ఉపాధ్యాయులు గాని పట్టించుకోవడంలేదని విద్యార్థులు చెడిపోతున్నారని జెడ్పిటిసి సభ్యుడు సుంకన్న అన్నారు. అలాగే వైస్ ఎంపీపీ చెరుకులపాడు రాజేశ్వరి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనం సరిగా పెట్టకుండా ఉండాలని మా కూతురు మా కూతురుతో పాటు విద్యార్థినీలు మాకు చెప్పారు అన్నారు. ఏది ఏమైనా విద్యార్థులను ఉపాధ్యాయులు సరిగా చూసుకుంటున్నారా లేదా వారికి మధ్యాహ్న భోజనం సరిగా పెడుతున్నారా లేదా అని ప్రభుత్వం మండల విద్యాశాఖ అధికారిగా మిమ్ములను నియమించిందని ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్ కాపాడాల్సిన బాధ్యత మీకు ఎంతైనా ఉందని అన్నారు. ఆయా శాఖలకు చెందిన అధికారులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు సర్పంచులు పాల్గొన్నారు.

సమస్యలు లేని గ్రామాలుగా అభివృద్ధి చేద్దాం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : గ్రామాల్లో సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఐకమత్యంతో పని చేసినప్పుడే సాధ్యమవుతుందని ఎంపీడీవో గీతావణి సూచించారు. శనివారం మండల పరిషత్ సమావేశ హాల్లో ఎంపీపీ బడాయి దానమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు చేసిన అభివృద్ధి, చేయబోతున్న అభివృద్ధి పనులపై విడివిడిగా వివరించారు. ఎంపీడీవో గీతావాని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామస్థాయి వైద్య సేవలు,తాగునీరు, విద్యుత్, అంగన్వాడి వివిధ శాఖలు చురకైన సేవలు అందించాలని తెలియజేశారు. గ్రామాల్లో ఉండే సర్పంచులు,ఎంపీటీసీలు వారానికి రెండు రోజులు అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనాలు చేయాలని ఏవైనా లోపాలుంటే నిర్వాహకులకు తెలియజేసి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు అరున, మండల, జిల్లా కోఆప్షన్ మెంబర్లు నకతే వాజ్ రాజ్,భాష, అధికారులు పాపిరెడ్డి, చంద్రశేఖర్,నాగ మల్లయ్య, మాలిక్, హరీంద్ర వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ

విశాలాంధ్ర-మద్దికెర: మండల కేంద్రమైన మద్దికేర గ్రామంలోని గండ్లమ్మ భావి వద్ద అంగన్వాడి సెంటర్ కు జడ్పిటిసి మురళీధర్ రెడ్డి,ఎంపీపీ అనిత యాదవ్,సర్పంచ్ సుహాసిని శనివారం భూమి పూజ ను నిర్వహించారు. వారు మాట్లాడుతూ రూ.15 లక్షలు వెచ్చించి అంగన్వాడీ కేంద్రాన్ని నిర్మాణం చేస్తున్నామన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీటీసీలు కాలువ రామకృష్ణ యాదవ్,అంజి,మాజీ ఎంపిటిసి డి.శ్రీనివాస్ యాదవ్,పంచాయతీ సలహాదారుడు బండారి ఆంజనేయులు,వైసిపి నాయకులు బండారి రామ్మూర్తి,చంద్ర పాల్గొన్నారు.